క్లుప్తంగా

క్రైస్తవ భూ రక్షణ చట్టం తేవాలి

నేషనల్ క్రిస్టియన్ బోర్డు చైర్మన్ జాన్ మస్క్

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): క్రైస్తవుల భూముల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని నేషనల్ క్రిస్టియన్ బోర్డు చైర్మన్ జాన్ మస్క్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ నగరంలోని గాంధీనగర్ ఐలాపురం హోటల్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రైస్తవుల భూములు కబ్జాకు గురయ్యాయని చెప్పారు. ఆ వివరాలు ప్రభుత్వానికి తెలియజేస్తామని పేర్కొన్నారు. వాటిని తిరిగి క్రైస్తవుల అవసరాలకు వాటిని వినియోగించాలని కోరారు. బాప్తిస్మం ఘాట్‌లు పునరుద్ధరించాలన్నారు. నామినేటెడ్ పోస్టులు పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నేషనల్ క్రిస్టియన్ బోర్డు రాష్ట్ర అధ్యక్షులు బి.నవీన్ కుమార్, కార్యదర్శి డేవిడ్ మార్క్, కోశాధికారి శేఖర్ బాబు, సభ్యులు అమృతరావ్, సుందర్ పాల్, పీటర్ తదితరులు పాల్గొన్నారు

21న గురు పౌర్ణమి వేడుకలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): పసుపుతోట శ్రీదత్తసాయి మందిరంలో ఈ నెల 21వ తేదీ ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు మందిర వ్యవస్థాపకులు తంగెళ్ళమూడి వీరమోహనరావు తెలిపారు. మధురానగర్ పసుపుతోట శ్రీదత్తసాయి మందిరంలో గురువారం గురు పౌర్ణమి వేడుకల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ తేదీ ఆదివారం ఉదయం 5.30 గంటలకు కాగడ హారతితో గురు పౌర్ణమి వేడుకలు ప్రారంభం అవుతాయన్నారు. 7 గంటలకు 21 దివ్య ద్రవ్యములతో బాబావారికి విశేషంగా అభిషేకం, ప్రత్యేక పూజలు, అర్చనలు చేస్తామని పేర్కొన్నారు. 9 గంటల నుంచి 12 గంటల వరకు శ్రీసాయి నక్షత్ర మాలిక మండలి వారిచే శ్రీసాయినామ సంకీర్తన పారాయణం ఉంటుందని తెలిపారు. బాబావారికి అన్నాభిషేకం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామని తెలిపారు. సాయంత్రం బాబావారి పల్లకీ ఉత్సవం పూజలు చేస్తామన్నారు. గురు పూర్ణిమ వేడుకల్లో పాల్గొని బాబావారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అనంతరం బాబాకు ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్ని పేటలలో జెండా ఆవిష్కరణలు, ఆత్మగౌరవ కవాతు నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ పిలుపునిచ్చారు. వికలాంగుల హక్కుల పోరాటం సమితి (వీహెచ్ పీఎస్) స్థాపించి వారి హక్కుల కోసం పోరాటం చేసి దివ్యాంగుల ఫింఛన్ రూ.3వేల నుంచి రూ.6 వేల వరకు పెరగడానికి ముఖ్య కారకుడైన మంద కృష్ణ మాదిగ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు గురువారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ వద్ద పాలాభిషేకం చేశామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తింగాల నర్సింహులు, వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గెంటేడి సుజాతనాయుడు, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మామిడి రాంబాబు, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇసుకే పల్లి చంటి పాల్గొన్నారు.

నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం రోశయ్య



భవానీపురం(విజయవాడపశ్చిమ): నీతి, నిజాయతీ, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం రాజనీతి చాణుక్యుడు కొణిజేటి రోశయ్య అని ఆధ్యాత్మిక, సాజికవేత్త, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు వేముల హజరత్తయ్య గుప్తా పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుటగల రోశయ్య విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో గురువారం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న హజరత్తయ్య గుప్తా రోశయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వివాదరహితుడిగా, విజ్ఞానవంతుడిగా సందర్భోచిత వాఖ్యలు చేస్తూ అందరినీ ఆకట్టుకున్న వ్యక్తి రోశయ్య అన్నారు. అసెంబ్లీలో 18 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యదేనన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు కొనకళ్ల విద్యాధరరావు, 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ మాట్లాడుతూ రోశయ్య వంటి పరిపాలనా దక్షుడు అరుదని కొనియాడారు.

తెలుగు జాతికి అల్లూరి గొప్ప గౌరవం

మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): గిరిజన హక్కుల కోసం పోరాడి, వారిలో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగం తెలుగు జాతికే గొప్ప గౌరవమని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా బుడమేరు వంతెన వద్ద అల్లూరి విగ్రహానికి గురువారం ఆయన నివాళులర్పించారు. మన్యం ప్రజల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి అని కొనియాడారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కోసం ప్రాణాలను అర్పించిన మహోజ్వల శక్తి అని కీర్తించారు. ఆ మన్యం వీరుని ఆశయాలే ఆదర్శంగా గిరిజన సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం అహర్నిశలు కృషి చేసిందన్నారు. అల్లూరి పేరిట నూతన జిల్లా ఏర్పాటు ఓ చారిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. లంబసింగిలో అల్లూరి మ్యూజియం ఏర్పాటుకు తమ ప్రభుత్వం 22 ఎకరాలను కేటాయించినట్లు గుర్తుచేశారు. అలాగే తన తొలి కేబినెట్‌లోనే క్షత్రియులకు మంత్రి పదవి ఇచ్చి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గౌరవించారని తెలిపారు. ఆ మన్యం వీరుని ఆశయాలే ఆదర్శంగా వివక్షలకు తావులేని సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని.. అదే మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, నాయకులు మురళీకృష్ణంరాజు, చల్లా సుధాకర్, మార్తి చంద్రమౌళి, కంభం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలంపాడులో....

ముత్యాలంపాడులో గురువారం శ్రీ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకుని అల్లూ రి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, కార్యదర్శి ప్రసాదరాజు, కోశాధికారి డీజేపీఎన్ రాజు, గ్రంధాలయం అధ్యక్షులు కే సుబ్బరాజు, కార్యదర్శి పీవీ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న మల్లాది విష్ణు



అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న చిన్నం రామకోటయ్య, వసంతకుమార్ తదితరులు

అల్లూరికి ఘన నివాళి..

రామకృష్ణాపురం అల్లూరి సీతారామరాజు సర్కిల్‌లో గురువారం బీఆర్‌టీఎస్ వాకర్స్‌క్లబ్ ఆధ్వ ర్యాన జరిగిన అల్లూరి జయంతి వేడుకల్లో వాకర్స్ క్లబ్ గవర్నర్ చిన్నం రామకోటయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు విగ్రహానికి డెప్యూటీ గవర్నర్ బ్రహ్మదేశం వసంతకుమార్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌టీఎస్ వాకర్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు అల్లూరికి ఘన నివాళి



ముత్యాలంపాడులో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రంథాలయ అధికారి సంపత్ కుమార్

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): చిత్తరంజన్ గ్రంథాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సంపత్‌కుమార్ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో తెల్లదొరలను ఎదిరించిన విప్లవ వీరుడు అల్లూరి అని కొనియాడారు. మన్యం ప్రజల హక్కులు, స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు చేసి చిన్న వయస్సులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అని కొనియాడారు. నేటి యువత అల్లూరిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

44 మద్యం బాటిళ్ల స్వాధీనం

పాయకాపురం(విజయవాడరూరల్): నున్న పోలీసు స్టేషన్ పరిధి శాంతినగర్లో ఎలాంటి అనుమతులు లేని మద్యం బాటిల్స్ కలిగి ఉన్న మహిళపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. మహిళా ఎస్ఐ విమల శాంతినగర్లో తనిఖీలు చేస్తుండగా పాకలపాటి పద్మావతి అనే మహిళ వద్ద 44 క్వార్టర్ మద్యం బాటిల్స్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ మహిళను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

ఇందిరా ఎన్‌క్లేవ్ రోడ్డులో దుకాణాలు తొలగింపు



మధురానగర్(విజయవాడసెంట్రల్): అయోధ్య నగర్ ఇందిరా ఎన్‌క్లేవ్ రోడ్డులో దుకాణాలు గురువారం నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటున్న నిరుపేదల దుకాణాలు ఏక పక్షంగా తొలగించటం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ముందస్తు సమాచారం కానీ నోటీసులు ఇవ్వటం కానీ చేయకుండా దుకాణాలు తొలగించటంపై వైఎస్సార్ సీపీ లీగల్‌సెల్ జోనల్ ఇన్‌చార్జి ఒగ్గు గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతల కోసం పేదల దుకాణాలు తొలగించటం అన్యాయం అన్నారు. ఈ విషయమై న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.

నేటి యువతకు రంగా ఓ రోల్ మోడల్



రాజీవ్‌నగర్లో అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు



పాయకాపురంలో రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న విష్ణు

వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు మల్లాది విష్ణు

పాయకాపురం(విజయవాడరూరల్): నేటి యువతకు వంగవీటి మోహనరంగా ఓ రోల్ మోడల్ అని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వీఎం రంగా జయంతితో పాటు మల్లాది విష్ణు జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ నాయకులు పసుపులేటి యేసు ఆధ్వర్యంలో రాజీవ్‌నగర్లోని వృద్ధాశ్రమంలో గురువారం అవ్వాతాతలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని కొనియాడారు. ఆయన కులమత రాజకీయాలకు అతీతమైన నాయకుడని తెలిపారు. నాయకులు సిహెచ్.రవి, నాగేశ్వరావు, గోపి, శ్రీను, కమలేష్, రమేష్, వెంకటరెడ్డి, అయ్యప్ప, ఆర్.యేసు, షేక్ ఆలీ, ఎం.జగదీష్ తదితరులు పాల్గొన్నారు. పాయకాపురంలో నిర్వహించిన వంగవీటి మోహనరంగా జయంతిలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు,నగర డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, కార్పొరేటర్లు ఉమ్మడి రమాదేవి వెంకట్రావ్, యరగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు, నాయకులు అలంపూరు విజయ్, బోగాది మురళి పాల్గొని రంగా విగ్రహానికి నివాళులర్పించారు.

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): 33వ డివిజన్‌లోని రాజన్ కిళ్లీ షాపు సెంటర్‌లో వంగవీటి మోహనరంగా 77వ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణిమూర్తి పాల్గొని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక పెద్దలు దాసరి సురేంద్ర, ఉప్పు రంగాబాబు, కమ్మిలి రత్నకుమార్, చాంద్ శర్మ, సనత్, శనగవరపు శ్రీనివాసరావు, చల్లా సుధాకర్, ఒగ్గు విక్కి పాల్గొన్నారు.

మధురానగర్(విజయవాడసెంట్రల్): నిరుపేదల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 29వ డివిజన్ మధురానగర్‌లో గురువారం వంగవీటి మోహనరంగా జయంతి జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, నాయకులు కంభం కొండలరావు, కోలా రమేష్, కిషన్ బాబు, గోవింద్, దేవినేని సుధాకర్ పాల్గొన్నారు. చుట్టుగుంటలో గురువారం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ డివిజన్ అధ్యక్షులు తోట పాండు, వల్లభనేని సతీష్ తదితరులు పాల్గొన్నారు. దేవీనగర్ 8వ రోడ్డులో దేవీనగర్ కాపు సేవాసంఘం ఆధ్వర్యాన వంగవీటి మోహన రంగా జయంతి కార్యక్రమం జరిగింది. సేవాసంఘం నేతలు వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గంగిశెట్టి సాంబశివరావు ప్రధాన కార్యదర్శి పసుపులేటి వీర రాఘవ ఉపాధ్యక్షుడు కొప్పోలు శ్రీహరి, సహాయ కార్యదర్శి ఇడుకుడి పాండురంగారావు గౌరవ అధ్యక్షుడు పూజలి ధర్మారావు, ప్రచార కార్యదర్శి ఎ వెంకటేశ్వరరావు కోశాధికారి కణజం రవిపూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. వంగవీటి రంగా జయంతి వేడుకలు బావాజీపేటలో ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ వీరమాచనేని లలిత ముఖ్య అతిథిగా పాల్గొని రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మధురానగర్ మెయిన్ రోడ్డులో జనసేన డివిజన్ ఇన్‌చార్జి కెంబూరి కృష్ణ ఆధ్వర్యాన వంగవీటి మోహనరంగా జయంతి నిర్వహించారు. రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కెంబూరి భవాని, పీవీఆర్, అడపా కోటేశ్వరరావు, బర్మా శ్రీను, అంగిరేకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): పేదల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీలోని తన కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహనరంగా, కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నిత్య స్మరణీయులు పింగళి వెంకయ్య...

తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన పింగళి వెంకయ్య నిత్య స్మరణీయులని మల్లాది విష్ణు అన్నారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని గురువారం పింగళి చిత్రపటానికి మల్లాది విష్ణు ఘన నివాళులర్పించారు. పేద ప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా అన్నారు. రంగా 77వ జయంతి కార్యక్రమం సింగ్‌నగర్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎండీ హఫీజుల్లా, నేరెళ్ల శివప్రసాద్, షేక్ అమిత్ తదితరులు పాల్గొన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తన ప్రాణాలనే అర్పించిన రంగా జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని గాంధీ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర కిషోర్ అన్నారు. రాధారంగా మిత్రమండలి సభ్యులు అనిసెట్టి గోపి ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు న్యూరాజరాజేశ్వరీపేటలో గురువారం ఘనంగా జరిగాయి. నంద, అప్పారావు, దుర్గారావు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న జనసేన నాయకులు




రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శర్వాణిమూర్తి



చుట్టుగుంటలో రంగా చిత్రపటానికి పూలమాల వేస్తున్న బొండా ఉమా



దేవీనగర్‌లో రంగాకు నివాళి



మధురానగర్‌లో రంగాకు నివాళులర్పిస్తున్న జనసేన, టీడీపీ నేతలు

రంగా ఆశయాల సాధనకు కృషి

పాయకాపురం(విజయవాడరూరల్): వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారని జనసేన పార్టీ విజయవాడ పార్లమెంటు ఇన్‌చార్జి అమ్మిశెట్టి వాసు పేర్కొన్నారు. వంగవీటి మోహనరంగా 77వ జయంతి సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో జనసేన పార్టీ నేతలు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రభ కాలనీలో ఎ.తారకరామారావు, పాతపాయకాపురంలో నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జనసేన పార్టీ విజయవాడ పార్లమెంటు ఇంచార్జ్ అమ్మిశెట్టి వాసు ముఖ్యఅతిథిగా విచ్చేసి రంగా విగ్రహానికి నివాళులర్పించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి వంగవీటి మోహనరంగా పోరాటం చేశారని కొనియాడారు. రంగా స్ఫూర్తితో ముందుకు సాగుతామని, రంగా ఆశయ సాధనకు జనసేన పార్టీ కృషి చేస్తుందన్నారు.

రిమాండ్‌కు నిరాకరణ

పటమట(విజయవాడతూర్పు): వైఎస్సార్ సీపీ 13వ డివిజన్ ఇన్‌చార్జి వల్లూరి ఈశ్వరప్రసాద్‌ను పటమట పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. 2022లో పటమట లంక కొమ్మా సీతారామయ్య స్కూల్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల వ్యవహారంలో వైఎస్సార్ సీపీ–టీడీపీ నాయకులు మధ్య వివాదం తలెత్తింది. టీడీపీ 9వ డివిజన్ ఇన్‌చార్జి, మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి వల్లూరి ఈశ్వర్‌ప్రసాద్‌ల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో చెన్నుపాటి గాంధీ కంటికి తీవ్రంగా గాయమవ్వగా ఆయన పటమట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో ఈశ్వరప్రసాద్‌పై పలు సెక్షన్ల కింద నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి బుధవారం పటమట పోలీసులు ఈశ్వరప్రసాద్‌ను అరెస్ట్ చేసి నగరంలోని 4వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచారు. దీనిపై ఈశ్వరప్రసాద్‌ను రిమాండ్‌కు పంపాలని పోలీసులు కోరగా జడ్జి రిమాండ్‌ను నిరాకరించారు. నాటి ఎఫ్ఐఆర్‌లో 326, 506 సెక్షన్లకు తోడు ఇప్పుడు 307. 120బి సెక్షన్లు ఎలా నమోదు చేస్తారని న్యాయమూర్తి పోలీసులను వివరణ కోరగా పోలీసులు సరైన సమాధానం ఇవ్వలేకపోయారు. దీనిపై పోలీసులను మందలించి ఈశ్వరప్రసాద్‌కు బెయిల్ మంజూరు చేశారు.

అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గగుడిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం ఈవో కెఎస్.రామరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహా మండపం సమీపంలో అన్నదానం, ప్రసాదాల పోటుతో పాటు ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈఈ ఎల్. రమాదేవి నుంచి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే ఆషాఢ మాసోత్సవాలు, వారాహి నవరాత్రుల రద్దీతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆలయ కమ్యూనికేషన్ వ్యవస్థను పరిశీలించడంతో పాటు సెక్యూరిటీని అప్రమత్తం చేశారు. కార్యక్రమంలో ఈవోతో పాటు దేవస్థాన ఇంజినీరింగ్ అధికారులు డీఈఈ రవీంద్ర, ఏఈలు మస్తాన్, కాంట్రాక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

రాంపిళ్ళ నాటక రంగ సేవలు వెలకట్టలేనివి

విజయవాడ కల్చరల్: రంగస్థల నటుడు, ప్రయోక్త రాంపిళ్ళ మోహన కృష్ణ నాటక రంగ సేవలు వెలకట్టలేనివని న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. నాటకరంగ సాహిత్య సేవా రంగ సంస్థల ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో గురువారం రాంపిళ్ళ మోహన కృష్ణ సంస్మరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వేముల హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ కళాకారులు సాంస్కృతిక వారధులని తెలిపారు. వారి సేవలను గుర్తించాలని కోరారు. కళాకారులు జీవితాలను ఆదర్శప్రాయంగా మలచుకోవాలని సూచించారు. మోహన కృష్ణ నాటక రంగానికే జీవితం అంకితం చేశారన్నారు. సభకు అధ్యక్షత వహించిన పోలవరపు కోటేశ్వరరావు సాహితీపీఠం వ్యవస్థాపకుడు గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ రాంపిళ్ళ జీవితం నాటక రంగంతో ముడిపడి ఉందన్నారు. మహేశ్వరి ప్రసాద్ కామెడీ క్లబ్ ద్వారా ఎందరో కొత్త నటులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రతి నెలా పేద కళాకారులకు ఆర్థిక సహాయం అందించేవారని గుర్తు చేశారు. వివిధ సంస్థల ప్రతినిధులు బోడి ఆంజనేయరాజు, పిళ్ళా నటరాజ్, నాటక రచయిత అనంత హృదయరాజ్, బాయన శ్రీనివాసరావు, సూర్యదేవర జగన్నధరావు, నాని, హెచ్‌వీఆర్ఎస్ ప్రసాద్ రాంపిళ్ళ మోహనకృష్ణతో అనుబంధం గుర్తు చేసుకున్నారు. నజీర్, రంగం రాజేష్ ప్రభోదాత్మక గీతాలను ఆలపించారు.



నివాళులర్పిస్తున్న హజరత్తయ్య గుప్తా, వేదిక మీద గోళ్ళ నారాయణరావు తదితరులు

దుర్గమ్మకు నృత్య నీరాజనం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు గురువారం జగ్గంపేటకు చెందిన శ్రీ సీతారత్న లలిత కళానృత్య నికేతన్‌కు చెందిన కళాబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో నీరాజనాలు అర్పించారు. జగ్గంపేటకు చెందిన ముళ్ళపూడి విజయలక్ష్మి కళాబృందం పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారి పంచహారతుల సేవ అనంతరం ఆలయ ప్రాంగణంలోని ధర్మపథం కళావేదికపై ఈ నృత్య ప్రదర్శన నిర్వహించగా భక్తులు వీక్షించి ముగ్దులయ్యారు. అనంతరం కళాబృందానికి చెందిన చిన్నారులకు అమ్మవారి దర్శనం కల్పించి ప్రసాదాలను అందజేశారు.